## తపాల ఉద్యోగుల సమ్మె


పోస్టాఫీస్ ఎదుట సమ్మె చేస్తున్న ఉద్యోగులు

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 13 : సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె బుధవారం రెండోరోజుకు చేరింది. జీడీఎస్‌లను డిపార్ట్మెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, సీనియార్టీ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, ప్రభుత్వ వైద్య సదుపాయాలు కల్పించాలని, కమలేశ్ చంద్ర కమిటీ సిఫారసు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వై.యాదగిరి, కరగల కుమార్, భాను కుమార్, సత్తిరెడ్డి, సీతారాములు, భానుప్రకాశ్, పోస్ట్ మాస్టర్లు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణలో కొనసాగుతున్న ఇండ్ల తొలగింపు


మోత్కూరులో గృహ యజమానులు స్వచ్ఛందంగా తొలగించుకుంటున్న ఇండ్లు

మోత్కూరు, డిసెంబర్ 13 : మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరం కానున్నాయి. మున్సిపాలిటీ అభివృద్ధికి అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.11.40 కోట్లను కేటాయించింది. దాంతో రోడ్డు విస్తరణ కోసం అధికారులు పలుమార్లు ఇండ్ల యజమానులతో సమావేశాలు నిర్వహించి 80 ఫీట్ల రోడ్డు విస్తరణపై అవగాహన కల్పించారు. ఇటీవల జరిగిన ఎన్నికల తర్వాత ఇండ్ల యజమానులు స్వచ్ఛందంగా తమ ఇండ్లను తొలగించుకునేందుకు ముందుకు వచ్చారు. బుధవారం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గౌరు సత్యనారాయణ తన ఇంటిని జేసీబీతో తొలగించుకున్నారు. పట్టణంలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్ల యజమానులు రోడ్డు విస్తరణకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ కోరారు.

## అయ్యప్పస్వామికి విశేష పూజలు


అయ్యప్ప స్వామి ఊరేగింపు నిర్వహిస్తున్న మాలధారులు

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 13 : పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం 108 కలశములతో విశేష పూజలు నిర్వహించారు. మహాగణపతి హోమం, అభిషేకం జరిపారు. కార్యక్రమంలో అయ్యప్ప భక్త సమాజం ఉత్సవ కమిటీ ప్రతినిధులు మెరుగు గోపాల్‌యాదవ్, ఎన్నం శివకుమార్, భారత లవకుమార్, రాపోలు రామచంద్రం, కొట్టం కరుణాకర్‌రెడ్డి, గంగాపురం వెంకటేశం, కీర్తి సంజీవ, రేపాక జగన్, తండ వెంకటేశం, వంగూరి కృష్ణ, దొంత సుదర్శన్, జల్లా వెంకటేశం, చిలువేరు బాలనరసింహ, రచ్చ రామకృష్ణ, తండ కిషన్ పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

భువనగిరి అర్బన్, డిసెంబర్ 13 : భువనగిరిలో పట్టణంలో మంగళవారం రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భువనగిరి పట్టణం తారకరామనగర్‌కు చెందిన గజ్జల బాలకృష్ణ(40) తాపి మేస్త్రీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం రాత్రి మద్యం మత్తులో గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైలు పట్టాలపై మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు.

## తాటి చెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి తీవ్రగాయాలు

వలిగొండ, డిసెంబర్ 13 : తాటి చెట్టు పైనుంచి గీత కార్మికుడికి తీవ్రగాయాలైన ఘటన మండలంలోని గోపరాజుపల్లిలో బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గోపరాజుపల్లికి చెందిన పాలకూర్ల ఆనంద్ కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108 వాహనంలో భువనగిరి ప్రభుత్వ దవాఖానకు తరలించారు.

## కేజీబీవీ పాఠశాలలను పరిశీలించిన తనిఖీ బృందం

వేములపల్లి, డిసెంబర్ 13: మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం 14 మంది ఇన్‌స్పెక్షన్ ప్యానెల్ (తనిఖీ) బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా టీం హెడ్ బూరుగు రమేశ్ మాట్లాడుతూ ఉదయం అల్పాహారం నుంచి సాయంత్రం ప్రార్థన సమయం వరకు అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించినట్లు తెలిపారు. పాఠశాలలో భోజనం, పరిశుభ్రత, తరగతి గదిలో బోధన, విద్యార్థుల ప్రవర్తన, పాఠశాల రికార్డులు, విద్యార్థులు సాధించిన గ్రేడ్‌లు పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ టీం సభ్యులు కోటయ్య, ఉపేందర్, అఫ్జల్ షరీఫ్, శ్రీను, రాధిక, అనూరాధ, శైలజ, హేమానాయక్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

### ఉదయం నుంచి సాయంత్రం వరకు..

త్రిపురారం: మండలంలోని బాబు సాయిపేటలో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం ఇన్‌స్పెక్షన్ ప్యానెల్ టీం సందర్శించింది. ఆ టీం హెడ్ రమావత్ రవి తో పాటు 8 మంది సభ్యుల బృందం ఉదయం టిఫిన్ నుంచి సాయంత్రం వరకు అన్ని విషయాలను పరిశీలించారు.

# రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- పీఏసీఎస్ చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ పరమేశ్వర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, డిసెంబర్ 13 : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు ఎకరాకు రూ.15 వేలు ఇస్తానని చెప్పి, ఇప్పుడు పాత పద్ధతిలో ఇస్తానని రైతులను మోసం చేస్తుందన్నారు. అంతేగాకుండా ఇన్‌కమ్ టాక్స్ చెల్లిస్తున్న వారికి రైతు బంధు ఇవ్వమని ఆంక్షలు పెడుతుందని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఐటీ ఉంటేనే బ్యాంకులు లోన్ ఇస్తున్నాయని, వారికి రైతు బంధు వర్తించదనడం రైతులకు అన్యాయం చేయడమేనని చెప్పారు. అసలు రైతు బంధుకు ఎవరు అర్హులు, ఎప్పుడు ఇస్తారో స్పష్టత లేకపోవడంతో రైతులు అయోమయానికి గురవుతున్నారన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో భువనగిరి పీఏసీఎస్ పరిధిలోని 376 మంది రైతులకు లక్ష రుణ మాఫీ చొప్పున నాలుగు కోట్లు చేసినట్లు తెలిపారు. 64 మంది అర్హులైన వారు ఇతర బ్యాంకులలో బంగారంపై రుణాలు తీసుకోవడంతో అనర్హులుగా మిగిలిపోయారన్నారు. ప్రస్తుతం ధాన్యం కొనుగోలు జరుగుతుండగా, కొనుగోలు చేసే ధాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ వర్తింపజేయాలని, పంట రుణమాఫీ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ మహేందర్‌నాయక్, బొక్క సురేందర్‌రెడ్డి, గుమ్మడి సురేందర్‌రెడ్డి, జిట్ట లక్ష్మీరెడ్డి, ఎల్లమ్మ, ప్రేమలత పాల్గొన్నారు.

## ఆడపిల్లల సంరక్షణ అందరి బాధ్యత


మహిళా సాధికారతపై అవగాహన కల్పిస్తున్న జిల్లా మహిళా సాధికారత సభ్యులు

బీబీనగర్, డిసెంబర్ 13 : ఆడపిల్లల సంరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని జిల్లా మహిళా సాధికారత బృందం సభ్యులు తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం– 4, 5, 6లో గర్భిణులు, బాలింతలకు మహిళా సాధికారత, గృహ హింస చట్టం, బాల్య వివాహాలు, ఆర్థిక అభివృద్ధిపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో హెల్ప్ లైన్ నంబర్ 181, 1098 లను సంప్రదించాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో మొక్కను నాటారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత బృందం నిఖిత, భార్గవి, మనీషా, అంగన్‌వాడీ టీచర్లు రజిత, విజయలక్ష్మి, హైమవతి పాల్గొన్నారు.

## తల 'సిరి' భేష్

(మొదటిపేజీ తరువాయి)

పదో స్థానంలో సూర్యాపేట, రూ. 13,587కోట్లతో 14వ స్థానంలో యాదాద్రి భువనగిరి జిల్లా నిలిచింది. ఇక రాష్ట్రవ్యాప్తంగా చూస్తే.. రూ. 1,44,562 కోట్లతో రంగారెడ్డి మొదటి స్థానంలో ఉంది. స్థూల జిల్లా దేశీయోత్పత్తి అంటే ఒక నిర్దిష్ట కాల వ్యవధిలో ఆ జిల్లాలో ఉత్పత్తి అయిన వస్తువులు, సేవల మార్కెట్ విలువ. స్థూలంగా దేశీయంగా ఉత్పత్తులకు కొలిచే ఒక ప్రమాణంగా ఇది ఆ జిల్లా ఆర్థిక పరిపుష్టతను సూచిస్తుంది.

## 'ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి'

పాలకవీడు, డిసెంబర్ 13 : ఉపాధ్యాయుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనయ్య బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యోగులకు నూతన పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డీఏల బకాయిలు విడుదల చేయాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పేర్కొన్నారు.

## 'సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలి'

గరిడేపల్లి, డిసెంబర్ 13 : వరి నార్లు ఎదిగి సిద్ధంగా ఉన్నాయని, నీటి వసతి సక్రమంగా లేని కారణంగా రైతులు సకాలంలో నాట్లు వేయలేకపోతున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి షేక్ యకూబ్ తెలిపారు. కావునా ప్రభుత్వం స్పందించి వెంటనే నాగార్జున సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయాలన్నారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ మేరకు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 16 నుంచి జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడా పోటీలు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 13 : జిల్లా మహిళ శిశు దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భువనగిరిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఈనెల 16 నుంచి జిల్లాస్థాయి దివ్యాంగుల క్రీడాపోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి జి.అన్నపూర్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10–16 సంవత్సరాల పిల్లలు, 17 –35 సంవత్సరాల దివ్యాంగులకు ఉదయం 10.30 గంటలకు క్రీడా పోటీలు ప్రారంభించడం జరుగుతుందని పేర్కొన్నారు.

### పోటీలు

- విజువల్ డి హ్యాండ్ క్యాప్డ్ (పార్శ్వలీ, మొత్తం బ్లైండెడ్) 10 –16 వయస్సు గల వారికి 50 మీటర్ల పరుగు పందెం, 17–35 సంవత్సరముల వారికి 100 మీటర్లు, షాట్ పుట్, చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.
- వినికిడిలోపం గల 10 –16 వయస్సు గల పిల్లలకు 100 మీటర్ల పరుగు పందెం, 17–35 వయస్సు గల వారికి 200 మీటర్ల పరుగుపందెం, షాట్ పుట్, క్యారమ్స్, చెస్ పోటీలు.
- ఆర్థోపెడికల్ హ్యాండీక్యాప్డ్ దివ్యాంగులు 10 –16 వయస్సు గల పిల్లలకు 100 మీటర్ల పరుగు పందెం, 17–35 వయస్సు గల వారికి 200 మీటర్ల పరుగు పందెం, వీల్ చైర్, ట్రై సైకిల్, జావలిన్‌త్రో, షాట్ పుట్, చెస్, క్యారమ్స్ పోటీలు.
- మెంటలీ, రిటైర్డ్ దివ్యాంగులు 10–16 సంవత్సరాల గల వారికి 200 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్ నిర్వహిస్తామన్నారు. 10 –16 పిల్లలకు, 35 సంవత్సరముల స్త్రీ పురుషులకు ఎల్బీ, క్యారమ్స్, చెస్ పోటీలు నిర్వహించడం జరుగుతుంది.

## నేడు మట్టపల్లి ఆలయంలో బహిరంగ వేలం

మఠంపల్లి, డిసెంబర్ 13 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో తలనీలాలు సేకరణ, కొబ్బరికాయలు, పూలు అమ్ముకం హక్కులకు గురువారం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, ఈఓ సిరికొండ నవీన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ షెడ్యూల్ ధర రూ.వెయ్యి చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని వెల్లడించారు. డిపాజిట్ డీడీ తలనీలాలకు రూ.4 లక్షలు, కొబ్బరికాయలు రూ.3 లక్షలు, పూలు రూ.50 వేలు ఉన్నట్లు వివరించారు. హక్కు కాలపరిమితి ఒక ఏడాది ఉంటుందని పేర్కొన్నారు.




దేవాదాయ - ధర్మాదాయ శాఖ

**శ్రీ యల్లమ్మ అమ్మవారి దేవస్థానము**

గ్రా॥ దర్వేశిపురం (పర్వతగిరి), మం॥కనగల్, జి॥నల్లగొండ.

**టెండర్ కం–బహిరంగ వేలము ప్రకటన** తేది:11.12.2023

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పై దేవస్థానము వద్ద తేది:19-12-2023 మంగళవారం రోజున మ॥గం.1-00లకు నుండి ఈ క్రింద పేర్కొనబడిన వేలములు 2023-2024 సం॥నకు దేవాదాయ ప్రాంగణంలో వేలము నిర్వహించబడును. ఆసక్తిగల వారు పాటలో పాల్గొనవలసిందిగా కోరడమైనది.

ఇట్టి వేలమునకు సంబంధించిన షరతులు కార్యాలయములో తెలుసుకొనగలరు. లేదా వేలమునకు ముందు చదివి వినిపించబడును. ఆసక్తి గల వారు తేది:19-12-2023, మంగళవారం రోజున మ॥గం. 1-00లోపు సదరు దేవస్థానము వద్ద ఏర్పాటు చేసిన టెండరు బాక్స్‌లో షీల్డు టెండర్‌లతోపాటు డి.డి. జతపరిచి వేయవలయును. మొదట బహిరంగ వేలం నిర్వహించబడును. తదనంతరం సీల్డు టెండరు తెరవబడును. సరియైన ధర రానిచో టెండరు రద్దు పరిచి మరల టెండరు నిర్ణయించబడును.

| క్ర. సం | వేలము వివరములు | కాల పరిమితి 1 సం॥ | డిపాజిట్ డబ్బు | టెండర్ షెడ్యూల్ ధర | రిమార్క్స్ |
|---|---|---|---|---|---|
| 1 | కొబ్బరికాయలు అమ్ముకొను హక్కు | తేది:20-12-2023 నుండి తేది:19-12-2024 వరకు | 10,00,000-00 | 2000-00 | ఏదేని జాతీయ బ్యాంకులో APGVB నల్లగొండ, రామగిరి బ్రాంచు నందు చెల్లుబాటు అవునట్లు డి.డి తీయవలెను. |
| 2 | చీరలు, వడిబియ్యం | తేది:20-12-2023 నుండి తేది:19-12-2024 వరకు | 50,000-00 | 1000-00 | |
| 3 | పూలు, పండ్లు అమ్ముకొను హక్కు | తేది:01-01-2024 నుండి తేది:31-12-2024 వరకు | 2,00,000-00 | 1000-00 | |

నోటు: డిపాజిట్ డి.డిలు మాత్రమే స్వీకరించబడును. డి.డిలు E.O. Sri Yellamma Temple, Dharveshipuram పేరుమీద తీయవలెను.

అల్లుబెల్లి నర్సింహ్మారెడ్డి
చైర్మన్ మరియు ధర్మకర్తల మడలి
సెల్:9963729532

జిల్లేపల్లి జయరామయ్య
కార్యనిర్వహణాధికారి
సెల్: 9951999438, 9182701028

వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు: 9000010884, 8008088307